
# గంగపుత్ర (బెస్త) విద్యార్థుల 2007

## ఉపకార వేతన దాతల పరిచయ కరదీపిక



నిర్వహణ

**గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం**

"గంగా గార్డెన్స్", 3-1-45/1, కాకతీయ కాలనీ,

(పెద్దమ్మ గడ్డ), హన్మకొండ - వరంగల్.

వరంగల్ జిల్లా గంగపుత్ర (బెస్త) జనగణన కార్యక్రమము త్వరలో ప్రారంభం కాబోతున్నది. ఈ కార్యక్రమ అవసరాల నిమిత్తము ఈ క్రింది దాతలు విరాళాలు ఇచ్చారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు జిల్లా గంగపుత్ర (బెస్త) యువజన సంఘం పక్షాన కృతజ్ఞతలు.

**భవదీయులు**

**ఎ.టి.బి.టి. ప్రసాద్**, గౌరవ అధ్యక్షులు
సెల్: 98492 06310

**రావులపల్లి కృష్ణ ప్రసాద్**, అధ్యక్షులు
సెల్: 93901 06184

**జిజుల అనిల్ కుమార్**, ప్రధాన కార్యదర్శి
సెల్: 94403 54501

**పాక కృష్ణ కుమార్**, కోశాధికారి
సెల్: 94403 48993



**జనగణన కోసం రూ॥ 10,000-00 విరాళంగా ఇచ్చారు.**

**కీ॥శే॥ బైరి బాలయ్య గారు,**

స్వాతంత్ర్య సమరయోధులు,

భార్య : **బైరి రాజనర్సమ్మ గారు**
కుమారులు : **శ్రీ బైరి వెంకటేశ్వర్లు, శ్రీ ఈశ్వరయ్య, శ్రీ మల్లిఖార్జున్**
కూతురు : **సుభద్ర గారు**
చిరునామా : **ఉర్సు - వరంగల్.**



**జనగణన కోసం రూ॥ 8,000-00 విరాళంగా ఇచ్చారు.**

**శ్రీ పాక రమేష్-కవిత గారు**

రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, వరంగల్.

తల్లి-తండ్రి : **పాక దుర్గమ్మ-కొమ్మాలు**
కూతురు : **పాక బిందియ**
చిరునామా : **ఇండస్ట్రియల్ కాలనీ-వరంగల్.**

# గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం

## కార్యవర్గం

**కన్వీనర్**
శ్రీ డోలి రాజలింగం
సెల్ : 9849224182

**కో-కన్వీనర్**
శ్రీ సార్గు ఉపేందర్
సెల్ : 9985850805

**కోశాధికారి**
శ్రీ చేతి ఉప్పలయ్య
ఫోన్ : 0870-2428028

**ప్రచార కార్యదర్శి**
శ్రీ రాచకట్ల లక్ష్మణ సుధాకర్
సెల్ : 9849685002

**పరీక్షల కార్యదర్శి** శ్రీ రావులపల్లి కృష్ణ ప్రసాద్, సెల్ : 9390106184

## సభ్యులు

డా॥ గోపు సుధాకర్
డా॥ చంద్రగిరి విజయ్ కుమార్
డా॥ దామెర స్వదేశ్
డా॥ బయ్య సాంబమూర్తి
డా॥ గొర్రె వెంకటేశ్వర్లు
డా॥ గోపు రవీందర్
శ్రీ కాపరబోయిన ఉప్పలయ్య
శ్రీ బాషబోయిన వీరస్వామి
శ్రీ అనుమాస లక్ష్మినారాయణ
శ్రీ లెల్లెల విశ్వనాథం
శ్రీ ఎ.టి.బి.టి. ప్రసాద్
శ్రీ ఎలుగు వెంకటేశ్వర్లు
శ్రీ పాక కృష్ణ కుమార్
శ్రీ మైస శ్యాం సుందర్
శ్రీ బాషబోయిన శ్రీనివాస్
శ్రీ పిండి లక్ష్మణ్
శ్రీ అనుమాస శివరామకృష్ణ
శ్రీమతి మేరుగు అనురాధ
శ్రీమతి పాక శివాంతిని
శ్రీమతి తత్తరి సరస్వతి

## సలహా మండలి

శ్రీ తుంగతుర్తి వీరయ్య
శ్రీ పాక కొమురయ్య
డా॥ తుంగతుర్తి సురేందర్
డా॥ పి. సాంబశివరావు
శ్రీ పి.ఎస్. కొమురయ్య
శ్రీ కొదిరిపాక కొమురయ్య
శ్రీ పాక ఎల్లయ్య
శ్రీ పాక ఓంప్రకాశ్
శ్రీ గోపు సత్యానందం
శ్రీ పాక వీరస్వామి
శ్రీ అనుమాస యాకయ్య
శ్రీ రావులపల్లి కనకమల్లయ్య
శ్రీ డోలి వరదయ్య
శ్రీమతి జీజుల సుగుణ
శ్రీమతి గుడిబోయిన మణి
శ్రీమతి డోలి చంద్రకళ

# ఉపకార వేతన వితరణ సభ - 2007

తేది. 4-11-2007, ఆదివారము.
సమయం : ఉదయం 10-30 గం॥లకు.
స్థలం : "గంగా గార్డెన్స్", కాకతీయ కాలనీ (పెద్దమ్మగడ్డ), వరంగల్.

ముఖ్య అతిథి : **డా॥ పి. శంకర్ గారు,**
ఎ.ఎం.ఓ. సర్వ శిక్ష అభియాన్, వరంగల్.

విశిష్ట అతిథి : **డా॥ జి. చంద్రశేఖర్ గారు,**
ఎం.డి (జనరల్), అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్,
కె.యం.సి. వరంగల్.

గౌరవ అతిథులు : **శ్రీ డోలి సత్యనారాయణ గారు**
జిల్లా కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక, మహబూబాబాద్.

**శ్రీ పిండి సారంగపాణి గారు**
సూపరింటెండెంట్, బి.సి. వెల్ఫేర్ డిపార్ట్మెంట్, వరంగల్.

భవదీయులు

## జిల్లా గంగపుత్ర (బెస్త) సంఘం

శ్రీ గోపు సత్యానందం, అధ్యక్షులు
శ్రీ పాక వీరస్వామి, ప్రధాన కార్యదర్శి
శ్రీ చేతి ఉప్పలయ్య, కోశాధికారి

## గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం

శ్రీ డోలి రాజలింగం, కన్వీనర్
శ్రీ సార్గు ఉపేందర్, కో-కన్వీనర్
శ్రీ చేతి ఉప్పలయ్య, కోశాధికారి
శ్రీ ఆర్. లక్ష్మణ సుధాకర్, ప్రచార కార్యదర్శి

## నగర గంగపుత్ర (బెస్త) సంఘం

శ్రీ అనుమాస యాకయ్య, అధ్యక్షులు
శ్రీ రావులపల్లి కనకమల్లయ్య, ప్రధాన కార్యదర్శి
శ్రీ పాక ఓం ప్రకాశ్, కార్యదర్శి

## జిల్లా గంగపుత్ర (బెస్త) యువజన సంఘం

శ్రీ ఎ.టి.జి.టి. ప్రసాద్, గౌరవ అధ్యక్షులు
శ్రీ రావులపల్లి కృష్ణ ప్రసాద్, అధ్యక్షులు
శ్రీ జిజుల అనిల్, ప్రధాన కార్యదర్శి
శ్రీ పాక కృష్ణ కుమార్, కోశాధికారి

## ఇంటర్ నుండి 5 సం॥ల వరకు ఆర్థిక సహాయం

## "గంగపుత్ర డిస్ట్రిక్ట్ టాలెంట్ సర్చ్ పరీక్ష"

చదువులో సత్తా ఉండి ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న గంగపుత్ర పేద ప్రతిభా విద్యార్థినీ, విద్యార్థులకు ఇదొక సువర్ణావకాశం. ఇంటర్ నుండి 5 సం॥ల వరకు తమ చదువును ఆర్థిక సమస్యలతో నిమిత్తం లేకుండా నిరాఘాటంగా కొనసాగించడానికి ఉద్దేశించిన ప్రతిభా ఉపకార వేతనాలివి. వీటికోసం అర్హులైన మెరికల్లాంటి విద్యార్థులను ఎంపిక చేయటానికి ప్రతీ ఏటా జిల్లా స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఆ పరీక్షే "గంగపుత్ర డిస్ట్రిక్ట్ టాలెంట్ సర్చ్ టెస్ట్".

10వ తరగతి చదువుచున్న ప్రతిభావంతులైన గంగపుత్ర పేద విద్యార్థినీ, విద్యార్థులకు గంగపుత్ర (బెస్ట) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం "గంగపుత్ర డిస్ట్రిక్ట్ టాలెంట్ సర్చ్ టెస్ట్" పేరిట ఒక పరీక్షను నిర్వహిస్తున్నది. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ పథకం కింద ప్రతీ ఏటా దాతల సహకారంతో రూ. 1000/- స్కాలర్‌షిప్ ఇస్తారు. అయితే ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్ పొందుతున్న విద్యార్థి తను చేసే కోర్సులో ఉత్తీర్ణుడైతేనే ఈ స్కాలర్‌షిప్ కొనసాగుతుంది. తాను చేసే కోర్సులో అనుత్తీర్ణుడైతే ఆ విద్యార్థికి ఇచ్చే స్కాలర్‌షిప్ కొనసాగించబడదు.

ఐ.టి.ఐ., పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ చదువులకే కాక వృత్తిపరమైన ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులకు కూడా దాతల సహకారంతో స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుంది.

### ఎంపిక

జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా ఈ ఉపకార వేతనాలకు అర్హులైన వారిని ఎంపిక చేస్తారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతీ సం॥రం మార్చి నెలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. 10వ తరగతి చదివే తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఆంగ్లము, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం నుండి 100 మార్కుల ప్రశ్నపత్రం ప్రవేశ పరీక్షలో ఇవ్వడం జరుగుతుంది. ఈ పరీక్షలో అత్యున్నత మార్కులు సాధించిన వారికి, వారి ఆర్థిక స్థితిగతులు గమనించి ఉపకార వేతనాలు ఇవ్వబడుతాయి.

### అర్హత

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే ఈ పరీక్ష వ్రాయడానికి అర్హులు.

### పరీక్ష

ప్రవేశ పరీక్ష మల్టీపుల్ ఛాయిస్ పద్ధతిలో ఉంటుంది. ఆంగ్లము నుండి 25 మార్కులు, గణితం నుండి 25 మార్కులు, సామాన్య శాస్త్రం (భౌతిక, రసాయన శాస్త్రం) నుండి 25 మార్కులు, సాంఘిక శాస్త్రం నుండి 25 మార్కుల ప్రశ్నలు ఇవ్వబడుతాయి.

## ధరఖాస్తు ఫారాలు

ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రతి సంవత్సరం మార్చి నెలలో "కన్వీనర్", కో-కన్వీనర్ నుండి లేదా ప్రచార కార్యదర్శి, పరీక్షల కార్యదర్శి నుండి అప్లికేషన్ ఫారాలు పొందవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలపై విద్యార్థి చదువుతున్న పాఠశాల హెడ్ మాస్టర్ సంతకం చేయించి, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (బ్లాక్/వైట్) అతికించి, చివరి తేది లోపుగా కన్వీనర్‌కు అందజేయాలి. వెంటనే హాల్‌టికెట్‌ను పొందాలి. ప్రవేశ పరీక్ష ప్రతీ సంవత్సరం గంగా గార్డెన్స్‌లో నిర్వహించటం జరుగుతుంది. దరఖాస్తు దారు విధిగా తన ఎస్.ఎస్.సి. హాల్‌టికెట్ నెంబరును ఫారములో వ్రాయవలెను. అలాగే తండ్రి వార్షిక ఆదాయ దృవీకరణ పత్రాన్ని జతపరచవలెను.

## పరీక్షా ఫలితాలు

ప్రతి సం॥రం జూన్ చివరి వారంలో ప్రవేశ పరీక్ష ఫలితాలను పత్రికలలో ప్రకటిస్తారు. వెంటనే ఆ సంవత్సరం స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చిన దాతల సంఖ్యను బట్టి అంతమంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణి జరుగుతుంది.

## ఉపకార వేతనాల పంపిణి

ప్రతి సం॥రం ఆగస్టు నెలలో ఉపకార వేతనాల పంపిణీ జరుగుతుంది. గంగా గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించి అతిథుల చేతుల మీదుగా ఉపకార వేతనాలు విద్యార్థులకు అందజేయబడుతాయి. విద్యార్థి సమర్పించిన తండ్రి ఆదాయ దృవీకరణ పత్రం ఆధారంగా వారిని ఉపకార వేతనాలకు ఎంపిక చేస్తారు. తప్పుడు ఆదాయ దృవీకరణ పత్రాలు సమర్పిస్తే వారి స్కాలర్‌షిప్స్ కొనసాగించబడవు.

10వ తరగతి చదువుతున్న గంగపుత్ర విద్యార్థినీ, విద్యార్థులందరు ఈ ప్రవేశ పరీక్షకు హాజరు కావచ్చు. అయితే ఉపకార వేతనాలు మాత్రం పేద, ప్రతిభా విద్యార్థులకు మాత్రమే ఇస్తారు. ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న విద్యార్థులు ఈ పరీక్షలో ప్రతిభ కనబరిస్తే ప్రవేశ పరీక్ష టాపర్స్ గా, 10వ తరగతి టాపర్స్ గా గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారు. అంతేకాక భవిష్యత్తులో తమ విద్యాభ్యాసం తదితర విషయాలపై విద్యారంగ నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. ఇతర వివరాలకు ఈ క్రింది వారికి ఫోన్ చేసి తెలుసుకోవచ్చును.

శ్రీ డోలి రాజలింగం, కన్వీనర్ - 98492 24182 , 2431537

శ్రీ సార్లు ఉపేందర్, కో-కన్వీనర్ - 99858 50805 , 2429686

శ్రీ చేతి ఉప్పలయ్య కోశాధికారి - 94409 90218 , 2428028

శ్రీ రాచకట్ల లక్ష్మణ్ సుధాకర్, ప్రచార కార్యదర్శి - 9849685002

ఇ.నెం. 25-5-167, బిట్టుపల్లి, కాజీపేట - 506 003.

శ్రీ రావులపల్లి కృష్ణ ప్రసాద్, పరీక్షల కార్యదర్శి - 93901 06184

# ముందుమాట

సంఘీయులలో విద్యావ్యాప్తికి జిల్లా గంగపుత్ర (బెస్త) సంఘం నడుం బిగించింది. అంతే కాక గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసి పేద, ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చే ఉద్యమాన్ని గత రెండేళ్ళ నుండి ప్రారంభించింది.

మనం చదువుకున్నాం, బి.సి. (ఎ) రిజర్వేషన్‌ను వినియోగించు కుంటున్నాం, ఉద్యోగాలు చేస్తున్నాం. మన పిల్లలను చక్కగా చదివించి, స్థిరపరిచాము. వెనుకబడిన మన సంఘీయులకు ఉన్నత విద్య కొనసాగించుటలో చేయూతనిద్దాం, ప్రోత్సహిస్తామనేదే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశ్యం.

ఈ ఉద్యమంలో దాతలుగా 24 మంది సంఘీయులు గొప్ప మనసుతో 2005వ సంవత్సరంలో పాల్గొన్నారు. 2006 వ సంవత్సరంలో 25 మంది దాతలు పాల్గొన్నారు. ఈ సంవత్సరం మరో 26 మంది దాతలు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు. వీరు తమకు అప్పగించిన విద్యార్థికి ప్రతి సం॥రం ఆగష్టు నెలలో రూ. 1000/- చొప్పున 5 సం॥ల వరకు అందజేస్తారు. అంతేకాక ఆ దాతల ద్వారా విద్య, ఉద్యోగపర కౌన్సిలింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు లభిస్తుంది.

ప్రతీ సంవత్సరం సంఘీయులు దాతలుగా చేరి, 20 నుండి 25 మందికి ఇదే మాదిరిగా ఉపకార వేతనాలు అందజేస్తారని ఆశిస్తున్నాము. దాతలు ఈ పథకాన్ని ఆదరించి పేద, ప్రతిభా విద్యార్థులందరి జీవితాల్లో వెలుగును, వికాసాన్ని ప్రసాదించవచ్చు.

సంఘం అందరిది. పేదవారు దీనిలో అత్యధికులు, అభాగ్యులు. వారిని ఈ సంఘం మీది, దీనిని మీరు వాడుకొనండి అని చేసే ప్రయత్నమే ఈ ఉపకార వేతన వితరణ కార్యక్రమం. యువకులు, మహిళలు ఈ సంఘంలో చురుకుగా పాల్గొనటం వలన దీనికి మరింత బలం చేకూరుతుంది. ఈ మహా ఉద్యమంలో పాల్గొంటున్న దాతల ఔదార్యం, మంచితనం, స్పందన మనందరికి మార్గదర్శకం కావాలి. వీరంతా కూడా మానవ సేవ అనే నానుడిని నిజం చేసారు. వారి గొప్పతనాన్ని, వారిలో ఉన్న సహాయపడే గుణాన్ని సంఘీయులకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో వారి జీవిత విశేషాలతో ఈ పుస్తకాన్ని ప్రచురిస్తున్నాం.

**డోలి రాజలింగం, కన్వీనర్**
గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం
సెల్: 9849224182, 2431537

# లక్ష్య సాధనలో విద్యార్థి

వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అత్యంత విలువైనది, ఉత్తమమైనది. విద్యార్థులు భవిష్యత్తులో ప్రశాంతమైన, ఆనందప్రదమైన జీవితం గడపాలనుకొంటే అది ఇప్పుడు తీసుకునే నిర్ణయాల పైనే ఆధారపడి ఉంటుంది. కాలం విలువ తెలుసుకొని అనవసర విషయాల పట్ల సమయాన్ని వృధా చేస్తే ఆశించిన గమ్యాన్ని చేరుకోలేదు. జీవితంలో ఏది పోయినా సంపాదించుకోవచ్చు. కాని కాలం పోతే మాత్రం క్షణం కూడా వెనక్కి పొందలేము.

ప్రతి మనిషికి జీవితం పట్ల ఏవో కొన్ని ఆశలు, ఆశయాలు వుండడం సహజం. ముఖ్యంగా విద్యార్థులు తమ జీవితంలో పైకి రావాలన్నా, ఉన్నత శిఖరాలనధిరోహించాలన్నా, ఏదైనా సాధించాలన్నా సముచితమైన జీవిత లక్ష్యాన్ని కలిగి వుండాలి. లక్ష్యం అనేది ఒక విధంగ జీవితానికి గమ్యమే. లక్ష్యంతో పాటు గట్టి పట్టుదల అందుకు తగిన కృషి తోడైతే వ్యక్తి చేరాల్సిన గమ్యాన్ని తప్పక చేరుకుంటాడు. "ప్రతి వ్యక్తి తమ భవిష్యత్తుకై కలలు కనండి. కాని కలలు మాత్రమే కంటూ, కలలోనే తగిన ప్రయత్నము, కృషి చేయాలంటారు మన మాజీ రాష్ట్రపతి ప్రొఫెసర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు. తాము చేసే ప్రయత్నంలో ఒకవేళ ఓటమి ఎదురైనప్పటికి నిరాశ, నిస్పృహలకు తావివ్వ కూడదు. ఓడిపోయిన చోటే పోరాడి గెలవాలని అనుకోవడమే "ధైర్యం" అని ప్రముఖ రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారు పేర్కొంటే, అపజయాల బాటలోనే గెలుపు పిలుపు వినిపిస్తుందని ఒక సినీ రచయిత అంటారు.

ఎడ్యుకేషన్ కేరీర్‌కు సంబంధించినంత వరకు సెకండరీ పాఠశాల విద్యానంతరం కళాశాలల్లో చేరేటప్పుడు మొట్టమొదట తలెత్తేది "గ్రూప్" సమస్య. వృత్తి విద్యా కోర్సులు, కంప్యూటర్ కోర్సులు మొదలగు రకరకాలైన కోర్సులు వుంటాయి. ఆ సమయంలోనే ప్లస్ పాయింట్స్, మైనస్ పాయింట్స్ బేరిజు వేసుకుని ముఖ్యంగా విద్యార్థి శక్తి సామర్థ్యాల పట్ల విశ్వాసాన్ని పెంచుకొని తన అభిరుచి మేరకు కోర్సులో చేరాలి.

ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గరాదు. ఎందుకంటే భవిష్యత్తు తనది కాబట్టి తనకిష్టమైన గ్రూప్ తీసుకున్నప్పుడు ఇష్టంతో, శ్రద్ధతో చదవడానికి వీలుంటుంది. ఈ దశలో తల్లిదండ్రులు సమయోచితంగా సహనంతో మెలగాలలి. బలవంతంగా తమ అభిప్రాయాలను రుద్దకూడదు. తల్లిదండ్రులు తమకు నచ్చిన గ్రూప్‌లోనే చేరమని బలవంత పెట్టకూడదు. కాకపోతే ఆయా కోర్సులలో మంచి చెడ్డలు, లాభనష్టాలు, కష్టనిష్టూరాలను వివరించి నిర్ణయాన్ని పిల్లలకే వదిలివేయడం సముచితం. లేని ఎడల విద్యార్థులు తాము తీసుకున్న కోర్సుకు సరైన న్యాయం చేయలేక, తాము కోరుకున్న స్థాయిలో సాధించలేక అటు పిల్లలు ఇటు తల్లిదండ్రులు జీవితాంతం బాధపడాల్సి వస్తుంది.

తమను తాము నిరంతరం మెరుగు పర్చుకుంటూ పట్టుదలతో దృఢ సంకల్పంతో కృత నిశ్చయంతో అడుగు ముందుకు వేస్తే మార్గం సుగమం అవుతుంది. విజయం వరిస్తుంది.

భవదీయుడు

**సార్గు ఉపేందర్**

కో-కన్వీనర్

గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం-వరంగల్.

ఫోన్ : 0870-2429686

## 2005 విద్యా సంవత్సరంలో టాలెంట్ పరీక్ష నిర్వహణ ద్వారా స్కాలర్‌షిప్స్ పొందిన విద్యార్థులు ఉపకార వేతనం ఇచ్చిన దాతల వివరాలు

| క్ర.సం. | స్కాలర్‌షిప్ ఇచ్చిన దాత పేరు | విద్యార్థి పేరు | మీ. | స్థలము |
|---|---|---|---|---|
| 1. | శ్రీ పూస కనకయ్య గారు | శ్రీ పిల్లి సందీప్ | తె.మీ. | మహ-బాద్ |
| 2. | శ్రీ అనుమాస లక్ష్మీనారాయణ గారు | శ్రీ పాత్యాల హరిప్రసాద్ | " | లక్నపల్లి |
| 3. | శ్రీ కె.వై. గిరి గారు | కుమారి చుక్కల స్రవంతి | " | మహ-బాద్ |
| 4. | డా॥ టి. సురేందర్ గారు | కుమారి కోండ్ర లావణ్య | " | నర్సంపేట |
| 5. | శ్రీ రాచకట్ల లక్ష్మణ సుధాకర్ గారు | కుమారి కాపరబోయిన స్వప్న | " | నర్సంపేట |
| 6. | శ్రీ ముతా రాములు గారు | కుమారి బంగారి స్రవంతి | " | ముచ్చర్ల |
| 7. | శ్రీ పాక ఎల్లయ్య గారు | కుమారి దామెర రాధిక | " | నాగారం |
| 8. | శ్రీ అంబటి సారయ్య గారు | శ్రీ దేశబోయిన రాకేష్ | ఇ.మీ. | కడిపికొండ |
| 9. | శ్రీ తుంగతుర్తి వీరయ్య గారు | శ్రీ బైరి పృథ్వీకుమార్ | " | డోర్నకల్ |
| 10. | శ్రీమతి మురారి కవిత గారు | శ్రీ మాకుల మోహన్ | తె.మీ. | ఉర్సు |
| 11. | శ్రీ పిల్లి కొమురయ్య గారు | శ్రీ పిల్లి ఉమేష్ | " | రామన్నపేట |
| 12. | శ్రీ పాక కొమురయ్య గారు | శ్రీ బైరి రాజ్‌కుమార్ | " | కనకదుర్గ కాలనీ |
| 13. | శ్రీ పాక శంకర్ గారు | కుమారి గోపు చైతన్య | " | మచిలీబజార్ |
| 14. | డా॥ పి. సాంబశివరావు గారు | కుమారి మద్దెర్ల రజిత | " | సుబేదారి |
| 15. | శ్రీమతి డోలి కనకలక్ష్మి గారు | కుమారి గోపు స్పందన | " | శంభునిపేట |
| 16. | శ్రీ పాక రాంమూర్తి గారు | కుమారి అనుమాస మానస | " | లేబర్ కాలనీ |
| 17. | డా॥ సింగరపు కొమురయ్య గారు | శ్రీ కుర్న సదాకృష్ణ | ఇ.మీ. | వరంగల్ |
| 18. | శ్రీ ఎలుగు అయిలయ్య గారు | శ్రీ గుంటి సుజిత్ శ్రీకాంత్ | " | కాజీపేట |
| 19. | శ్రీ పారిపెల్లి రాజేంద్రకుమార్ గారు | శ్రీ అంబటి శ్రవణ్ కుమార్ | " | శంభునిపేట |
| 20. | శ్రీ కొదిరిపాక లక్ష్మీనారాయణ గారు | శ్రీ కె. చైతన్య కుమార్ | " | వడ్డేపల్లి నగర్ |
| 21. | శ్రీ జీజుల అనిల్ గారు | కుమారి బైరి అలేఖ్య | " | ఉర్సు |
| 22. | శ్రీ గోపు సత్యానందం గారు | కుమారి చంద్రగిరి మాలతి | " | మచిలీబజార్ |
| 23. | శ్రీ కడబోయిన కిషన్ గారు | కుమారి పాక్కుల బిందు | " | కాజీపేట |
| 24. | శ్రీ కొదిరిపాక వెంకటేశ్వర్లు గారు | కుమారి చుక్కల సంపూర్ణ | " | సుబేదారి |

## 2006 ఉపకార వేతన దాతల - విద్యార్థుల వివరాలు

| క్రసం. | దాత పేరు | విద్యార్థి పేరు | మీ. | స్థలము |
|---|---|---|---|---|
| 1. | శ్రీ చేతి ఉప్పలయ్య గారు | శ్రీ మాకుల రంజిత్ కుమార్ | ఇ.మీ. | రామన్నపేట |
| 2. | శ్రీ రావులపల్లి కనకమల్లయ్య గారు | శ్రీ కన్నం నాగరాజు | " | నయీంనగర్ |
| 3. | శ్రీ పాక ఓం ప్రకాశ్ గారు | శ్రీ తత్తరి అన్వేష్ | " | హన్మకొండ |
| 4. | శ్రీ బైరి ముత్తిలింగం గారు | కుమారి పాక అపర్ణ | " | కొత్తవాడ |
| 5. | శ్రీ అంబటి శ్రీనివాసులు గారు | కుమారి తుంగతుర్తి అర్చన | " | మచిలీబజార్ |
| 6. | శ్రీ చంద్రగిరి కుమారస్వామి గారు | కుమారి బాషబోయిన కావ్యశ్రీ | " | కాజీపేట |
| 7. | శ్రీ దామెర స్వదేశ్ గారు | శ్రీ పాక నాగరాజు | ఇ.మీ. | అబ్బనికుంట |
| 8. | శ్రీ పద్మ మహిపాల్ గారు | శ్రీ పూస సుచేంద్ర కుమార్ | " | రామన్నపేట |
| 9. | శ్రీ పాక రాంచందర్ గారు | శ్రీ అనుమాస శివప్రసాద్ | " | లేబర్ కాలనీ |
| 10. | డా॥ నాగుల రాజు గారు | కుమారి గోపు రమ్య | " | ఉర్సు |
| 11. | శ్రీ మైస రామస్వామి గారు | కుమారి పాక భవ్య | " | మట్టెవాడ |
| 12. | శ్రీ బైరి రాజమల్లు గారు | కుమారి అనుమాస కల్పన | " | ఖిలా వరంగల్ |
| 13. | శ్రీ గుడిపెల్లి సత్యనారాయణ గారు | శ్రీ పిండి ఉదయ్‌కుమార్ | " | లక్ష్మపల్లి |
| 14. | శ్రీ మాకుల సారయ్య గారు | కుమారి దేశబోయిన రమ్యకీర్తి | " | మహ-బాద్ |
| 15. | శ్రీ డి.ఆర్.ఎస్. బాబు గారు | కుమారి గోపు ధరణి | " | మహబూబాబాద్ |
| 16. | శ్రీ లెల్లెల బుచ్చయ్య గారు | శ్రీ గబ్బెట జగత్ వినయ్ | తె.మీ. | వర్ధన్నపేట |
| 17. | శ్రీ గోపు సత్యానందం గారు( స్వా.స) | శ్రీ పిల్లి నరేష్ | " | మహ-బాద్ |
| 18. | శ్రీ బైరి రామేశ్వర్ గారు | శ్రీ పిండి పూర్ణచందర్ | " | లక్ష్మపల్లి |
| 19. | శ్రీమతి మైస తులసి గారు | శ్రీ గుంటి అరవింద్ | " | నర్సంపేట |
| 20. | శ్రీ పాక ఎల్లయ్య గారు | కుమారి నాగుల గౌతమి | " | తిమ్మంపేట |
| 21. | శ్రీమతి గరిగె కొమురమ్మ గారు | కుమారి పిల్లి దివ్య | " | మహ-బాద్ |
| 22. | శ్రీమతి బయ్య నవరసాంబమూర్తి గారు | కుమారి అంబటి దివ్యశ్రీ | " | మహ-బాద్ |
| 23. | శ్రీ సందిరి లక్ష్మినారాయణ గారు | కుమారి గంగుల విజయలక్ష్మి | " | మహబూబాబాద్ |
| 24. | శ్రీ ఇండ్ల వెంకటేశ్వర్లు గారు | కుమారి సింగరం మమత | " | గుర్తూరు |
| 25. | శ్రీ నాం శ్రీరాంమూర్తి గారు | కుమారి చుక్కల ప్రియాంక | " | మహ-బాద్ |

## 2007 ఉపకార వేతన దాతల - విద్యార్థుల వివరాలు

| క్ర.సం. | దాత పేరు | విద్యార్థి పేరు | మీ. |
|---|---|---|---|
| 1. | శ్రీ దేశవేని శంకర్ గారు | దామెర రాకేశ్<br>తండ్రి. శ్రీ యాదగిరి<br>నాగారం (ముచ్చర్ల)<br>మం॥ హసన్‌పర్తి, వరంగల్.<br>ఫోన్: 2830275 | ఇ.మీ. |
| 2. | శ్రీ గుడిబోయిన రాంచంద్రయ్య గారు | జీజుల వివేక్<br>తండ్రి. శ్రీ విజయ్ ప్రకాశ్<br>ఇ.నెం. 2-38, గంగపుత్ర వీధి,<br>సంగెం-వరంగల్.<br>ఫోన్: 2867452/9949257623 | " |
| 3. | శ్రీ జక్కనబోయిన యాదగిరి గారు | బర్కం మనోజ్ కుమార్<br>తండ్రి. శ్రీ రాజేందర్<br>ఇ.నెం. 2-107, భట్టుపల్లి,<br>వయా: దర్గా ఖాజీపేట, వరంగల్.<br>సెల్: 99498 84003 | " |
| 4. | శ్రీమతి పొక్కుల వసంతలక్ష్మిరమణ గారు<br>(కీ॥శే॥ పెద్దపల్లి వీరయ్య గారి<br>స్మారకార్థం) | పిల్లి శివకృష్ణ<br>తండ్రి. శ్రీ సుధాకర్<br>ఇ.నెం. 2-2-65/1,<br>బెస్తబజార్, మహబూబాబాద్,<br>వరంగల్. సెల్: 98498 14337 | " |
| 5. | శ్రీ తత్తరి కుమారస్వామి గారు | దేశబోయిన నిరోషా<br>తండ్రి. శ్రీ రాంమూర్తి<br>ఇ.నెం. 3-5-11/ఎ,<br>హనుమాన్ బజార్,<br>మహబూబాబాద్, వరంగల్.<br>సెల్: 99890 01351 | " |
| 6. | శ్రీ రావులపల్లి కృష్ణప్రసాద్ గారు<br>(ఆర్.కె. ఇనిస్టిట్యూట్) | దామెర నరేష్<br>తండ్రి. శ్రీ సమ్మయ్య<br>గంగపుత్ర వీధి,<br>ముచ్చర్ల నాగారం,<br>మం॥ హసన్‌పర్తి, వరంగల్.<br>సెల్: 93900 74559 | తె.మీ. |

## 2007 ఉపకార వేతన దాతల - విద్యార్థుల వివరాలు

| క్ర.సం. | దాత పేరు | విద్యార్థి పేరు | మీ. |
|---|---|---|---|
| 7. | శ్రీ పాక ఎల్లయ్య గారు (కీ॥శే॥ పాక కనకమ్మ గారి స్మారకార్థం) | కొదిరిపాక సుమంత్<br>తండ్రి. శ్రీ శ్యాంసుందర్<br>ఇ.నెం. 4-1-5,<br>మం॥ ధర్మసాగర్, వరంగల్. | తె.మీ. |
| 8. | శ్రీ కాపరబోయిన రాజశేఖర్ గారు | సెగ్గం విజయవర్దన్<br>తండ్రి. శ్రీ శ్రీనివాస్<br>గ్రా॥ గాంధీనగర్, పోస్ట్. మైలారం,<br>మం॥ ఘన్‌పూర్ (ము)-వరంగల్.<br>సెల్: 9908717113 | " |
| 9. | శ్రీ వెంపటి కొమురయ్య గారు (కీ॥శే॥ వెంపటి మల్లయ్య-లక్ష్మి గార్ల స్మారకార్థం) | మైస అపర్ణ<br>తండ్రి. శ్రీ వెంకటేశ్వర్లు<br>ఇ.నెం. 2-176/2, మెయిన్ రోడ్,<br>మడికొండ - వరంగల్.<br>ఫోన్: 2545402 | " |
| 10. | శ్రీ గుంటి కొమురెల్లి గారు | పాక రమ్య<br>తండ్రి. శ్రీ రాంమూర్తి<br>మం॥ ధర్మసాగర్-వరంగల్.<br>ఫోన్: 2582751 | " |
| 11. | శ్రీ పెండి విజయ్ కుమార్ గారు (కీ॥శే॥ పెండి భీమయ్య-లక్ష్మి గార్ల జ్ఞాపకార్థం) | పాక స్పందన<br>తండ్రి. శ్రీ రాజయ్య<br>ఇ.నెం. 5-37, గంగపుత్ర వీధి,<br>మం॥ ధర్మసాగర్, వరంగల్. | " |
| 12. | శ్రీ పెండి సారంగపాణి గారు | దేశబోయిన కృష్ణప్రియ<br>తండ్రి. శ్రీ వెంకటేశ్వర్లు<br>ఇ.నెం. 2-2-73, బెస్త బజార్,<br>మహబూబాబాద్-వరంగల్.<br>సెల్: 98859 61882 | " |
| 13. | డా॥ యం. సురేంద్రకుమార్ గారు (కీ॥శే॥ యం. రాములు గారి స్మారకార్థం) | ముద్రగడ నిఖిల్ కుమార్<br>తండ్రి. శ్రీ సురేష్ కుమార్<br>ఇ.నెం. 25-4-334, విష్ణుపురి,<br>కాజీపేట-వరంగల్.<br>సెల్: 93916 26058 (పి.పి) | ఇ.మీ |

## 2007 ఉపకార వేతన దాతల - విద్యార్థుల వివరాలు

| క్ర.సం. | దాత పేరు | విద్యార్థి పేరు | మీ. |
|---|---|---|---|
| 14. | శ్రీ బొడ్డు రాజయ్య గారు | తడబోయిన శ్రవణ్ కుమార్<br>తండ్రి. శ్రీ పున్నంచందర్<br>ఇ.నెం. 2-1-1257,<br>గంగపుత్ర వీధి-నయీంనగర్.<br>హన్మకొండ-వరంగల్. | ఇ.మీ. |
| 15. | శ్రీ మైస శ్యాం గారు<br>(కీ॥శే॥ మైస ఉపేంద్రస్వామి గారి స్మారకార్థం) | పాక సత్యనారాయణ<br>తండ్రి. శ్రీ కొమురయ్య<br>ఇ.నెం. 25-6-271,<br>జూబ్లీ మార్కెట్,<br>కాజీపేట-వరంగల్.<br>సెల్: 99852 36310 | " |
| 16. | శ్రీ పాక కొమురయ్య గారు | గుడిబోయిన రవళి<br>తండ్రి. శ్రీ రమేష్ బాబు<br>ఇ.నెం. 1-2-112, రహమత్ నగర్,<br>కాజీపేట-వరంగల్.<br>సెల్: 99083 89618 | " |
| 17. | శ్రీమతి పాక అనసూయ రామస్వామి గారు | మంగిళిపల్లి రమ్యశ్రీ<br>తండ్రి. శ్రీరాజేందర్<br>ఇ.నెం. 2-1-1255,<br>గంగపుత్ర వీధి,<br>నయీంనగర్-హన్మకొండ,<br>వరంగల్. ఫోన్: 2569463 (పి.పి) | " |
| 18. | శ్రీ గుడిపెల్లి పోచయ్య గారు | మాకుల ప్రియాంక<br>తండ్రి. శ్రీ సత్యనారాయణ<br>ఇ.నెం. 12-8-213/1,<br>రామన్నపేట, వరంగల్.<br>ఫోన్: 2421360 (పి.పి.) | " |
| 19. | శ్రీ లెబ్బెల అమర్‌నాథ్ గారు | శ్రీ అంబటి నిఖిత<br>తండ్రి. శ్రీ స్వామినాథ్<br>ఇ.నెం. 7-2-174, మచిలీ బజార్,<br>హన్మకొండ-వరంగల్.<br>సెల్: 93900 51131 | " |

## 2007 ఉపకార వేతన దాతల - విద్యార్థుల వివరాలు

| క్ర.సం. | దాత పేరు | విద్యార్థి పేరు | మీ. |
|---|---|---|---|
| 20. | శ్రీ సింగారపు శ్రీనివాస్ గారు (కీ॥శే॥ సింగారపు వీరమల్లు-లక్ష్మి గార్ల స్మారకార్థం) | గోపు రాజీవ్<br>తండ్రి. శ్రీ శ్యాం సుందర్<br>ఇ.నెం. 17-9-55,<br>ఉర్సు బొడ్రాయి, వరంగల్.<br>ఫోన్: 6599034 | తె.మీ. |
| 21. | శ్రీ సూర బాలచందర్ గారు (కీ॥శే॥ గంగపుత్ర సూర ఉపేందర్ గారి స్మారకార్థం) | మాకుల శివకుమార్<br>తండ్రి. శ్రీ రాంబాబు<br>ఇ.నెం. 17-09-07,<br>ఉర్సు బొడ్రాయి-వరంగల్. | " |
| 22. | శ్రీ ఇండ్ల రామదాసు గారు | పాక్కుల వీరస్వామి<br>తండ్రి. శ్రీ కృష్ణ<br>ఇ.నెం. 16-8-576, అబ్బనికుంట,<br>లక్ష్మిపురం-వరంగల్. | " |
| 23. | శ్రీ బాషబోయిన సత్యనారాయణ గారు (కీ॥శే॥ బాషబోయిన కొమురయ్య గారి స్మారకార్థం) | బైరి భాగ్యశ్రీ<br>తండ్రి. వెంకటేశ్వర్లు<br>ఇ.నెం. 2-7-1248,<br>కనకదుర్గ కాలనీ,<br>హన్మకొండ-వరంగల్.<br>సెల్: 93945 99267 | " |
| 24. | శ్రీ బైరి సారంగం గారు | వడ్డెబోయిన శ్రావ్య<br>తండ్రి. శ్రీ స్వామి<br>ఎస్.ఆర్.టి. 11-8-85,<br>లక్ష్మిపురం-వరంగల్.<br>ఫోన్: 2444571 | " |
| 25. | శ్రీ మద్దెర్ల రాంమూర్తి గారు | బైరి స్వర్ణలత<br>తండ్రి. శ్రీ భూపతి<br>ఇ.నెం. 19-11-433,<br>ఖమ్మం రోడ్, మిల్స్‌కాలనీ<br>పోలీస్ స్టేషన్ ప్రక్కన, వరంగల్.<br>సెల్: 93916 66245<br>ఫోన్: 3203657 | |
| 26. | డా॥ పాక వెంకటేశ్వర్లు గారు | | |



## శ్రీ దేశవేని శంకర్ గారు

అక్టోబర్ 8, 1953 లో
శ్రీ దేశవేని రాజేశం-ఎల్లమ్మ
పుణ్య దంపతులకు కరీంనగర్ లో జన్మించారు.

వీరు గంగపుత్రులలో రాష్ట్రంలోనే మొదటి మేయర్‌గా (కరీంనగర్) ఎన్నికై సంచలనం సృష్టించారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి దేశవేని సుజాత గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. శ్రీ దేశవేని శంకర్ గారికి ముగ్గురు సోదరులు, ముగ్గురు సోదరీమణులున్నారు. గంగపుత్ర (బెస్త) సంఘం, కరీంనగర్ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి స్పెషల్ ఇన్వయిటీగా, ఆంధ్రప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం ఉపాధ్యక్షులుగా మరెన్నో రాజకీయ, రాజకీయేతర సంస్థలకు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవసరార్థులను ఆదుకునే మంచి గుణం వున్న వీరు ప్రస్తుతం కరీంనగర్ జెడ్.పి. క్వార్టర్స్‌లో నివసిస్తున్నారు.

**చిరునామా :**

**శ్రీ దేశవేని శంకర్ గారు**
మేయర్
జెడ్.పి. క్వార్టర్, 9-1-1,
భగత్‌నగర్-కరీంనగర్.
సెల్ : 98496 19122

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**దామెర రాకేష్**





**శ్రీ గుడిబోయిన**
**రామచంద్రయ్య గారు**
**సెప్టెంబర్ 8, 1976 లో**
**శ్రీ గుడిబోయిన**
**అప్పయ్య-లక్ష్మి**
**పుణ్య దంపతులకు మొగిలిచర్ల**
**గ్రామంలో జన్మించారు.**

ఇంటర్మీడియట్ చదివాక వీరు రాజకీయ రంగంలో ప్రవేశించి కురవి మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకులు వీరు.

వీరి సహధర్మచారిణి శ్రీమతి ఉషారాణి గారు. వీరికి ఒక సోదరి శ్రీమతి లలిత గారు. ఒక సోదరుడు శ్రీ గుడిబోయిన దుర్గస్వామి గారు.

**చిరునామా :**

**శ్రీ గుడిబోయిన రామచంద్రయ్య గారు**
ఎం.పి.పి.
కురవి, వరంగల్.
సెల్: 99852 78573
ఫోన్: 08719-277525

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**జీజుల వివేక్**





## శ్రీ జక్కనబోయిన యాదగిరి గారు

**శ్రీ జక్కనబోయిన కొమురయ్య-వీరమ్మ పుణ్య దంపతులకు కడిపికొండ లో జన్మించారు.**

విద్యాభ్యాసం పూర్తయ్యాక వీరు రైల్వే శాఖలో చేరి ప్రస్తుతం గూడ్స్ గార్డ్‌గా పనిచేస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి జక్కనబోయిన విమల గారు.

శ్రీ జక్కనబోయిన యాదగిరి గారికి ముగ్గురు తమ్ముళ్ళు. ఇద్దరు సోదరీమణులు వున్నారు. మృదు స్వభావిగా పేరున్న వీరు ప్రస్తుతం కాజీపేటలో నివసిస్తున్నారు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**బర్కం మనోజ్ కుమార్**



**చిరునామా :**

**శ్రీ జక్కనబోయిన యాదగిరి గారు**

సెల్ : 94418 21816



**శ్రీమతి పొక్కుల**
**వసంతలక్ష్మి రమణ గారు**
**మహబూబాబాద్ లో**
**జన్మించారు.**

వీరి నాన్న గారు కీ॥శే॥ పెద్దపల్లి వీరయ్య గారి స్మారకార్థం స్కాలర్‌షిప్ ఇస్తున్నారు. శ్రీ పెద్దపెల్లి వీరయ్య సహధర్మచారిణి శ్రీమతి పెద్దపెల్లి మల్లికాంబ గారు. శ్రీమతి పొక్కుల వసంత లక్ష్మి గారి భర్త శ్రీ పొక్కుల రమణయ్య గారు.

ఇల్లందు మున్సిపాలిటిలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు. శ్రీమతి పొక్కుల వసంత లక్ష్మి గారు, ఎస్.బి.హెచ్, మహబూబాబాద్ శాఖలో క్యాషియర్ కమ్ క్లర్క్ గా పని చేస్తున్నారు. ఈ దంపతులకు కుమారుడు శ్రీ భాను సాయివరణ్. వీరు ప్రస్తుతం మహబూబాబాద్‌లో నివసిస్తున్నారు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**పిల్లి శివకృష్ణ**



**చిరునామ :**

**శ్రీ పొక్కుల వసంతలక్ష్మిరమణ గారు**
ఇ.నం. 6-2-71, మహబూబాబాద్,
వరంగల్.
సెల్: 98499 07595
94400 10533



## శ్రీ తత్తరి కుమారస్వామి గారు

మే 4, 1956 లో

శ్రీ తత్తరి లింగయ్య - వెంకటమ్మ

పుణ్య దంపతులకు హన్మకొండలో జన్మించారు.

వీరి విద్యాభ్యాసం పూర్తిగా వరంగల్ జిల్లాలోనే జరిగింది. శ్రీ తత్తరి కుమారస్వామి గారి సహధర్మచారిని శ్రీమతి తత్తరి అంజమ్మ గారు. ఈ దంపతులకు ఒక కుమార్తె శ్రీమతి అవంతి గారు, ఎమ్.ఎస్.సి. చేశారు. ఇటీవల ఈమె వివాహం జరిగింది. అలాగే ఒక కుమారుడు శ్రీ టి. హరికుమార్ గారు. వీరు ఎం.బి.ఎ. పూర్తి చేశారు శ్రీ తత్తరి కుమారస్వామి గారికి ముగ్గురు సోదరులు. కీ॥శే॥ తత్తరి చక్రపాణి గారు, శ్రీ టి. అశోక్ గారు, శ్రీ టి. రాజ్‌మోహన్ గారు వీరికి ముగ్గురు సోదరీమణులున్నారు. కీ॥శే॥ తత్తరి పుష్ప గారు, శ్రీమతి దేవి గారు, శ్రీమతి కళావతి గారు.

మృదు స్వభావిగా పేరున్న శ్రీ తత్తరి కుమారస్వామి గారు వరంగల్‌లోని గవర్నమెంట్ గర్ల్స్ ఒకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరు హన్మకొండలోని గోపాలపురంలో నివసిస్తున్నారు.

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి
దేశబోయిన నిరోష



**చిరునామా :**


**శ్రీ తత్తరి కుమారస్వామి గారు**
గోపాలపురం, హన్మకొండ,
వరంగల్. సెల్ : 9989150476



## శ్రీ రావులపల్లి కృష్ణప్రసాద్ గారు

ఆగస్ట్ 23, 1973 లో
శ్రీ రావులపల్లి కనకమల్లయ్య-సరస్వతి
పుణ్య దంపతులకు ముచ్చర్లనాగారం
లో జన్మించారు.

బి.టెక్, ఎం.బి.ఏ. పూర్తి చేసిన వీరు టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇండియాలో గుర్తింపు పొందిన మెంబర్‌గా వుంటూ హన్మకొండ లష్కర్ బజార్‌లో ఆర్.కె. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ స్టడీస్ పేరుతో ఒక విద్యా సంస్థను నడుపుతున్నారు. గ్రూప్-I & II, APPSC పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి రావులపల్లి రమ గారు, ఎం.ఎస్.సి., బి.ఇ.డి. చేసి ఎస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీగా వున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శ్రీ రావులపల్లి రిషి కుమార్, రెండవ కుమారుడు ఇటీవలె జన్మించారు. శ్రీ రావులపల్లి కృష్ణ ప్రసాద్‌కు ఒక తమ్ముడు శ్రీ రావులపల్లి ప్రవీణ్ కుమార్, ఒక చెల్లెలు శ్రీమతి ప్రతిభ గారు.

జిల్లా గంగపుత్ర (బెస్త) యువజన సంఘం అధ్యక్షులుగా, గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం పరీక్షల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల గంగపుత్రు (బెస్త) ల జనగణకు నడుం బిగించారు. ప్రస్తుతం వీరు హన్మకొండలో నివసిస్తున్నారు. బి.సి.(ఎ) రిజర్వేషన్‌ను పరిరక్షించుకోకుంటే ముందు తరాలవారు మనలని క్షమించరని వీరి అభిప్రాయము.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**దామెర నరేష్**



**చిరునామ :**

**శ్రీ రావులపల్లి కృష్ణ ప్రసాద్ గారు**
డైరెక్టర్
ఆర్.కె. ఇనిస్టిట్యూట్, ప్రభుత్వ
బి.ఇ.డి. కళాశాల ముందు, లష్కర్ బజార్,
హన్మకొండ. సెల్ : 93901 06184



## కీ॥శే॥ పాక కనకమ్మ గారు

1910లో

**శ్రీ గోపు బుచ్చయ్య-చంద్రమ్మ**

పుణ్య దంపతులకు వరంగల్‌లోని

గిర్మాజిపేటలో జన్మించారు.

వీరి స్మారకార్థము ఉపకారవేతనాన్ని కుమారుడు శ్రీ పాక ఎల్లయ్య గారు ఇస్తున్నారు. శ్రీ పాక కొమురయ్య గారితో శ్రీమతి పాక కనకమ్మ గారి వివాహం జరిగింది. ఈ దంపతులకు ఒక కుమారుడు. మన సంఘీయులందరికి పరిచితులైన ఆర్య స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పాక ఎల్లయ్య గారు. కీ॥శే॥ పాక కనకమ్మ గారు చదువుకోకపోయినా తన కుటుంబాన్ని బాధ్యతాయుతంగా పెంచి, పెద్దచేసి, వారిని చదివించి, వారి ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడింది. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్దకుమార్తె శ్రీమతి బాషబోయిన లక్ష్మి, భర్త కీ॥శే॥ బాషబోయిన కొమురయ్య గారు, చిన్న కుమార్తె శ్రీమతి కొదిరిపాక కుమారి గారు, భర్త శ్రీ కొదిరిపాక కొమురెల్లి గారు.

జీవితాంతము సంఘీయులకు వీలైనంత సహాయం సహకారాలు అందజేసింది. కీ॥శే॥ పాక కనకమ్మ గారికి ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. ప్రస్తుతం వీరి కుమారుడు టీచర్స్ కాలనీలో నివసిస్తున్నారు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**

**కొదిరిపాక సుమంత్**

**చిరునామ :**

**శ్రీ పాక ఎల్లయ్య గారు**

ఇ.నెం. 2-10-649, టీచర్స్ కాలనీ ఫేజ్ - 1
హన్మకొండ, వరంగల్ జిల్లా.
సెల్ : 9441174381





## శ్రీ గుంటి కొమురెల్లి గారు

సెప్టెంబర్ 12, 1945 లో

**శ్రీ గుంటి ఆగయ్య-ఎల్లమ్మ**

పుణ్య దంపతులకు జఫర్‌గఢ్‌లో

జన్మించారు.

వీరు హైస్కూల్ విద్య వరకు జిల్లా పరిషత్ హైస్కూల్, జఫర్‌గఢ్‌లో పి.యు.సి. సి.కె.ఎం. లో పూర్తి చేశారు. అనంతరం బి.ఎ. ఉస్మానియాలో చేసారు. రెవెన్యూ మరియు సర్వే డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఐ.ఓ.ఎస్.గా పదవీ విరమణ చేశారు. సర్వే విభాగంలో అందరి ఆదరణ పొందిన వ్యక్తి వీరు. వీరి సహధర్మచారిణి శ్రీమతి గుంటి సరోజిని గారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. శ్రీ గుంటి సురేష్ , ఎం.బి.ఎ., శ్రీ గుంటి హరీష్ , బి.టెక్. ఇద్దరు కుమార్తెలు. సునిత గారు, ఉష గారు, బి.టెక్.

శ్రీ గుంటి కొమురెల్లి గారు సర్వే ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పని చేశారు. టి.ఎన్.జి.ఓస్ జిల్లా సంఘంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పని చేశారు. జిల్లా గంగపుత్ర (బెస్త) సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్నారు. గంగపుత్ర (బెస్త) ఆర్థిక సంక్షేమ సంఘ సభ్యులు. వీరికి నలుగురు సోదరీమణులు. శ్రీమతి సింగరపు ఉప్పమ్మ, శ్రీమతి పిల్లి రాజమ్మ, శ్రీమతి లెల్లెల ఎల్లమ్మ, శ్రీమతి కోండ్ర సరోజన. ఒక సోదరుడు. శ్రీ గుంటి సత్తయ్య.

గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదపడడమే కాకుండా, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేసే సేవా సంస్థలకు సహకరించే గుణం వున్న వీరు ప్రస్తుతం సుబేదారి, రెవెన్యూ కాలనీలో నివసిస్తున్నారు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**

**పాక రమ్య**



**చిరునామ :**

**శ్రీ గుంటి కొమురెల్లి గారు**

ఇ.నెం. 1-9-770, రెవెన్యూ కాలనీ - 2

సుబేదారి-హన్మకొండ. వరంగల్.

ఫోన్: 0870-2510614, సెల్: 99590 25525



## శ్రీ పిండి సారంగపాణి గారు

జూన్ 15, 1953 లో

## శ్రీ పిండి వీరస్వామి-కట్టమ్మ

పుణ్య దంపతులకు హన్మకొండలో జన్మించారు.

కీ॥శే॥ పిండి వీరస్వామి గారి స్మారకార్థం ఉపకార వేతనాన్ని ఇస్తున్నారు. వీరు బి.కాం. పట్టభద్రులయ్యాక బి.సి. వెల్ఫేర్ శాఖలో ఉద్యోగంలో చేరి ప్రస్తుతం సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. శ్రీ పిండి సారంగపాణి గారి సహధర్మచారిణి శ్రీమతి పిండి సరోజ గారు. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె శ్రీమతి చంద్రగిరి పల్లవి, ఎం.సి.ఎ. చేశారు. వీరి భర్త శ్రీ చంద్రగిరి శరత్ కుమార్ గారు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. రెండవ కుమార్తె శ్రీమతి పావణి గారు, బి.టెక్. చేశారు. వీరి భర్త శ్రీ శ్రీకాంత్ కుమార్ గారు, బి.టెక్. చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. మూడవ కుమార్తె ఇందిరా ప్రియదర్శిని గారు, బి.ఎ. ఎం.ఎస్. మూడవ సంవత్సరం చదువుతున్నారు. కుమారుడు శ్రీ పి. పవన్ కుమార్ గారు, బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. శ్రీ పిండి సారంగపాణి గారికి ఇద్దరు సోదరులు, ఒక చెల్లెలు వున్నారు. శ్రీ పిండి చేరాలు గారు, శ్రీ పిండి సూర్యనారాయణ గారు, శ్రీమతి సరోజన గారు. ప్రస్తుతం శ్రీ పిండి సారంగపాణి గారు హన్మకొండలోని ఎక్సైజ్ కాలనీలో నివసిస్తున్నారు.



కీ॥శే॥ పిండి వీరస్వామి గారు

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి

దేశబోయిన కృష్ణప్రియ




**చిరునామ :**

## శ్రీ పిండి సారంగపాణి గారు

ఇ.నెం. 2-7-169, ఎక్సైజ్ కాలనీ,

సుబేదారి, హన్మకొండ.

సెల్ : 9849570966



**కీ॥శే॥ మునాస రాములు గారి స్మారకార్థం ఉపకార వేతనం ఇస్తున్నారు.**

వీరి కుమారుడు

## డా॥ మునాస సురేంద్ర కుమార్ గారు

వీరి ప్రాథమికోన్నత విద్యాభ్యాసం, ఇంటర్మీడియట్ నల్గొండలో జరిగింది. పి.జి. కోర్సును హైదరాబాద్‌లో పూర్తి చేసుకున్నారు. వరంగల్‌లో పి.హెచ్.డి. చేసి ప్రస్తుతం వరంగల్ కిట్స్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వీరి తల్లి సత్తెమ్మ. డా॥ మునాస సురేంద్ర కుమార్ గారికి ముగ్గురు సోదరులు. ఇద్దరు సోదరీమణులున్నారు. శ్రీ మునాస చంద్రశేఖర్ గారు, ఎస్.బి.హెచ్.లో మేనేజర్‌గా, డాక్టర్ మునాస సుందర్ కుమార్ గారు, కె.యులో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా, శ్రీ మునాస వెంకన్న గారు, వ్యాపారం చేస్తున్నారు. సోదరీమణులు అంబటి రాజకుమారి, జి. విజయ కుమారి. ప్రస్తుతం డా॥ మునాస సురేంద్ర కుమార్ గారు అడ్వకేట్స్ కాలనీలో నివసిస్తున్నారు.

**చిరునామా :**

**డా॥ మునాస రాములు గారు**

ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల ప్రక్కన,
అడ్వకేట్స్ కాలనీ,
హన్మకొండ.
సెల్: 9390108833

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**ముద్రగడ నిఖిల్ కుమార్**





## శ్రీ బొడ్డు రాజయ్య గారు

**ఆగస్ట్ 20, 1951 లో**

## శ్రీ బొడ్డు భద్రయ్య-సత్తెమ్మ

**పుణ్య దంపతులకు కనపర్తిలో జన్మించారు.**

వీరు బి.ఎ. పట్టభద్రులు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, హన్మకొండ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. శ్రీ బొడ్డు రాజయ్య గారి సహధర్మచారిని శ్రీమతి బొడ్డు విజయ గారు. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు శ్రీ బొడ్డు రవి కుమార్ గారు, ఎం.ఎ. పూర్తి చేసి ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నారు. రెండవ కుమారుడు శ్రీ బొడ్డు శేషు కుమార్ గారు, బి.ఎస్.సి, ఎం.ఎ,బి.ఇడి. పూర్తి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. మూడవ కుమారుడు శ్రీ బొడ్డు ఉదయ్ కుమార్ గారు, ఎం.బి.ఎ. చేశారు. శ్రీ బొడ్డు రాజయ్య గారికి ముగ్గురు సోదరీమణులు.

సంఘ శ్రేయస్సును కాంక్షించే వీరు హన్మకొండలో నివసిస్తున్నారు.

**చిరునామా :**

**శ్రీ బొడ్డు రాజయ్య గారు**
అసిస్టెంట్ జనరల్ మేనేజర్
కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్,
నక్కలగుట్ట, హన్మకొండ.
సెల్: 9440877304

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**టి. శ్రవణ్ కుమార్**





## కీ॥శే॥ మైస ఉపేంద్రస్వామి గారు

ఏప్రిల్ 20, 1938 లో

**శ్రీ మైస వీరయ్య-ఎల్లమ్మ**

పుణ్య దంపతులకు వరంగల్‌జిల్లా వర్ధన్నపేటలో జన్మించారు.

వీరి స్మారకార్థం వీరి కుమారుడు శ్రీ మైస శ్యాం ఉపకార వేతనాన్ని ఇస్తున్నారు.

శ్రీ మైస ఉపేంద్రస్వామి గారి విద్యాభ్యాసం వర్ధన్నపేట, హన్మకొండలో జరిగింది. హిందీ ఉపాధ్యాయుడిగా గిర్మాజిపేట, మట్టేవాడ ప్రభుత్వ పాఠశాలలో పనిచేశారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి మైస కమలమ్మ గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు. శ్రీ మైస శ్యాం గారు. వీరు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి మైస విజయలక్ష్మి గారు. శ్రీ మైస ఉపేంద్రస్వామి గారికి ముగ్గురు కుమార్తెలు. పెద్దకుమార్తె ఇండ్ల ధనలక్ష్మి వీరి భర్త ఇండ్ల సాంబశివరావు గారు. రెండవ కుమార్తె పాక విజయలక్ష్మి వీరి భర్త కీ॥శే॥ పాక బాలరాజు గారు. మూడవ కుమార్తె చంద్రగిరి రాణిశ్రీలక్ష్మి. వీరి భర్త సునీల్ కుమార్ గారు.

సౌమ్యుడిగా పేరున్న శ్రీ మైస ఉపేంద్రస్వామి గారి మనవలు, మనవరాండ్లు కూడా ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు. ఒక మనవరాలు కె.ఎం.సి. లోనే వైద్య విద్యనభ్యసిస్తున్నది. శ్రీ మైస ఉపేంద్రస్వామి గారి సోదరుడు శ్రీ మైస ఆనందం గారు.



**శ్రీ మైస శ్యాం గారు**

**చిరునామా :**

**శ్రీ మైస శ్యాం గారు**

ఇ.నెం. 14-3-92, గంగపుత్ర వీధి,
మండి బజార్, వరంగల్.
సెల్ : 9848766016

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి

**పి. సత్యనారాయణ**





## శ్రీ పాక కొమురయ్య గారు

ఆగస్ట్ 10, 1945 లో

## శ్రీ పాక బుడ్డన్న-ఎల్లమ్మ

పుణ్య దంపతులకు వరంగల్‌లోని మట్టెవాడలో జన్మించారు.

హెచ్.ఎస్.సి. వరకు చదివాక వీరు ఆర్.టి.సి.లో చేరి కండక్టర్‌గా పని చేస్తూ పదవీ విరమణ పొందారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి పాక సరోజన గారు, ఈ దంపతులకు ఇద్దరు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు. విమల గారు, అనురాధ గారు, గోవర్ధన్ గారు, వినోద్ గారు, నాగేందర్ గారు.

శ్రీ పాక కొమురయ్య గారికి ఒక సోదరుడు శ్రీ పాక ఉపేందర్, సోదరి మైస వీరలక్ష్మి వున్నారు. సంఘీయులందరు ఐక్యంగా వుండి మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని కోరుకునే కోరుకునే వీరు ప్రస్తుతం వడ్డేపల్లిలోని విజయ్‌పాల్ కాలనీలో నివసిస్తున్నారు.

**చిరునామ :**


**శ్రీ పాక కొమురయ్య గారు**

ఇ.నెం. 2-7-1351/1,
విజయపాల్ కాలనీ, వడ్డేపల్లి
హన్మకొండ-వరంగల్.
సెల్ : 9346658374
ఫోన్ : 6450412


స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి
గుడిబోయిన రవళి





**శ్రీమతి పాక అనసూయ గారు**
**ఫిబ్రవరి 3, 1946 లో**
**శ్రీ పొక్కుల ఎల్లయ్య-రామలక్ష్మి**
**పుణ్య దంపతులకు వర్ధన్నపేట తాలూకా**
**నల్లబెల్లి గ్రామంలో జన్మించారు.**

హెచ్.ఎస్.సి. పూర్తయ్యాక వీరికి శ్రీ పాక రామస్వామి గారితో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కుమార్తెలు పద్మజ గారు, ఎం.ఎ. ఎం.ఇ.డి. చేశారు. శైలజ గారు ఇంటర్ చేశారు. నీరజ గారు ఎం.బి.ఎ. చేశారు. కుమారుడు డా॥ పాక శ్రీధర్, బి.ఎ.ఎం.ఎస్. చేశారు. శ్రీమతి పాక అనసూయ గారికి ఇద్దరు చెల్లెల్లు వున్నారు. సరోజన గారు, సావిత్రి గారు. దైవభక్తి కలిగిన శ్రీమతి పాక అనసూయ గారు కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకుంటూ వారి అభ్యున్నతికి నిత్యం శ్రమిస్తుంటారు. కష్టపడి ఎదిగిన వారికి సమాజంలో మంచి గౌరవం లభిస్తుందనే ఆలోచన వీరిది. ప్రస్తుతం హన్మకొండలోని ఎక్సైజ్ కాలనీలో నివసిస్తున్నారు.

**చిరునామా :**


**శ్రీమతి పాక అనసూయ గారు**

**భర్త : శ్రీ పాక రామస్వామి**
ప్లాట్. నెం. 149, ఇ.నెం. 2-7-655,
ఎక్సైజ్ కాలనీ - సుబేదారి,
హన్మకొండ - వరంగల్.
ఫోన్ : 0870-2457248


**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**మంగినిపెల్లి రమ్యశ్రీ**





## శ్రీ గుడిపల్లి పోచయ్య గారు

జనవరి 18, 1932 లో
శ్రీ గుడిపల్లి పెద్దరాజనర్సయ్య-ముత్తమ్మ
పుణ్య దంపతులకు కరీంనగర్ జిల్లా
గుండారెడ్డిపల్లి గ్రామంలో జన్మించారు.

బి.ఎ. పట్టభద్రులయ్యాక సెంట్రల్ ఎక్సైజ్‌లో చేరి ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ చేసారు. వీరి సహధర్మచారిని శ్రీమతి గుడిపెల్లి నర్సమ్మ గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు.

గంగపుత్ర సంఘం సుబేదారి శాఖ అధ్యక్షులుగా సంఘ సేవ చేస్తున్నారు. వీరికి ఇద్దరు సోదరులు, ఒక సోదరి వుంది. పేదవారికి సహాయము చేయడానికి ఎప్పుడూ ముందుండే వీరు చాలా సౌమ్యులు. ప్రస్తుతం వీరు ఎక్సైజ్ కాలనీలో నివసిస్తున్నారు.

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి
మాకుల ప్రియాంక



**చిరునామ :**

**శ్రీ గుడిపెల్లి పోచయ్య గారు,**

ఇ.నెం. 2-7-747,
ఎక్సైజ్ కాలనీ, హన్మకొండ.
వరంగల్.



## శ్రీ లెల్లెల అమర్‌నాథ్ గారు

జూన్ 26, 1955 లో

## శ్రీ లెల్లెల పుల్లయ్య-సమ్మక్క

పుణ్య దంపతులకు గిర్మాజిపేటలో

జన్మించారు.

విద్యాభ్యాసం పూర్తయ్యాక వీరు ఎలక్ట్రీషియన్‌గా స్థిరపడ్డారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి లెల్లెల అనురాధ గారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె శ్రీమతి గన్నం అనిత. భర్త శ్రీ గన్నం శ్రీరాములు గారు. ఈ దంపతులకు శ్రీ వసంత కృష్ణ, శ్రీ హరి ప్రసాద్ ఇద్దరు కుమారులున్నారు. రెండవ కుమార్తె శ్రీమతి తత్తరి స్వప్న గారు. భర్త శ్రీ తత్తరి ప్రవీణ్ కుమార్ గారు. శ్రీ లెల్లెల అమర్‌నాథ్ గారు. కుమారుడు శ్రీ లెల్లెల లవణ్ కుమార్, బి.టెక్. చేస్తున్నారు. శ్రీ లెల్లెల అమర్‌నాథ్ గారు ప్రభుత్వ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ పనులు వీరు ఎక్కువగా చేస్తారు. సౌమ్యుడిగా పేరున్న వీరికి ఐదుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. శ్రీ లెల్లెల విశ్వనాథం, శ్రీ లెల్లెల రామనాథం, శ్రీ లెల్లెల తారక్‌నాథ్, శ్రీ లెల్లెల ఈశ్వర్‌నాథ్, శ్రీ లెల్లెల భాస్కర్, సోదరీమణి శ్రీమతి సత్యవతి. శ్రీలెల్లెల అమర్‌నాథ్ గారు ప్రస్తుతం పోచమ్మ కుంటలో నివసిస్తున్నారు.

### చిరునామ :

**శ్రీ లెల్లెల అమర్‌నాథ్ గారు**

ఇ.నెం. 5-11-1220,

పోచమ్మకుంట, హన్మకొండ-వరంగల్.

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి

అంబటి నిఖిత



## శ్రీ సింగారపు శ్రీనివాస్ గారు


**జూలై 7, 1973 లో**
**శ్రీ సింగారపు వీరమల్లు-లక్ష్మి**
**పుణ్య దంపతులకు వరంగల్ లోని**
**రంగశాయిపేటలో జన్మించారు.**

కీ॥శే॥ సింగారపు వీరమల్లు-లక్ష్మి గార్ల స్మారకార్థం ఉపకార వేతనాన్ని ఇస్తున్నారు.

వీరి ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత విద్యాభ్యాసము వరంగల్ లోని శ్రీ.సరస్వతి శిశు మందిర్‌లో జరిగింది. ఇంటర్, డిగ్రీ. సి.కె.ఎం. కళాశాలలో పూర్తి చేసాక హెచ్.పి.టి. కోర్సు చేశారు. కరస్పాండెంట్ కోర్సు ద్వారా బి.ఇడి, ఉస్మానియాలో ఎం.ఎ.ను చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలోకి ప్రవేశించి ప్రస్తుతం నర్సింహులపేట మండలంలో పని చేస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి సింగారపు లక్ష్మి గారు. వీరు కూడా ఉపాధ్యాయులే. ఈ దంపతులకు సుహాన్ అనే కుమారుడు హాసిని అనే కుమార్తె వుంది.

శ్రీ సింగారపు శ్రీనివాస్ మంచి గాయకుడే కాక క్రీడాకారుడు కూడా. ఈ రెండు రంగాలలో అనేక బహుమతులు పొందారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ సంఘ సేవ చేస్తున్నారు. ప్రస్తుతం వీరు రంగశాయిపేటలో నివసిస్తున్నారు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
**గోపు రాజీవ్**



**చిరునామా :**

**శ్రీ సింగారపు శ్రీనివాస్ గారు**
గవిచర్ల క్రాస్ రోడ్ ఎదురుగా,
రంగశాయిపేట, వరంగల్.
సెల్ : 9849730050



## శ్రీ సూర బాల చందర్ గారు

ఆగస్ట్ 14, 1977 లో

## శ్రీ గంగపుత్ర సూర ఉపేందర్-సుశీల

పుణ్య దంపతులకు హన్మకొండ లో జన్మించారు.

కీ॥శే॥ గంగపుత్ర సూర ఉపేందర్ గారి స్మారకార్థం ఉపకార వేతనం ఇస్తున్నారు. వీరు ఎం.ఎస్.సి., ఎం.టెక్. చేసి ప్రస్తుతం రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి సూర పుష్మ గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు. శ్రీ సూర సిద్ధార్థ గారు. శ్రీ సూర బాల చందర్ గారికి ఒక సోదరుడున్నారు. శ్రీ సూర సుధీర్ గారు వీరి భార్య శ్రీమతి సూర రాధిక గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు. శ్రీ సూర సుమంత్ గారు, ఒక కుమార్తె సూర శృతి గారు. శ్రీ సూర బాల చందర్ గారి నాన్నగారు కీ॥శే॥ గంగపుత్ర సూర ఉపేందర్ గారు జిల్లా గంగపుత్ర సంఘం పటిష్ఠతకు ఎనలేని కృషి సల్పిన మహానుభావుడు.

మేధావిగా, సౌమ్యుడిగా పేరున్న శ్రీ సూర బాలచందర్ గారు ప్రస్తుతం సుబేదారిలోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో నివసిస్తున్నారు.


**చిరునామ :**


**శ్రీ సూరబాల చందర్ గారు**

ఇ.నెం. 2-7-569,
సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, సుబేదారి,
హన్మకొండ-వరంగల్.
సెల్: 9849103973
ఫోన్: 2457676


స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి

యం. శివకుమార్





## శ్రీ ఇండ్ల రామదాసు గారు

జనవరి 1, 1947 లో

## శ్రీ ఇండ్ల అచ్చాలు-లక్ష్మి

పుణ్య దంపతులకు వరంగల్ జిల్లా చింతపల్లి లో జన్మించారు.

వీరు బి.కాం. పట్టభద్రులయ్యాక మైన్స్ అండ్ జియాలజీ శాఖలో ఉద్యోగంలో చేరి డిప్యూటీ డైరెక్టర్‌గా ఇటీవలె పదవీ విరమణ చేశారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి ఇండ్ల లలిత గారు. ఈ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. శైలజ గారు, శిరీష గారు, సుష్మ గారు, ఒక కుమారుడు శ్రీ ఇండ్ల వంశి గారు, బి.టెక్. చేస్తున్నారు. అల్లుండ్లు పి. అనిల్ గారు, ఐ.పి.ఓ. గా, పి. శ్యాం ప్రసాద్ గారు, పంచాయితీ రాజ్‌లో ఎ.ఇ.ఇ.గా, ఎస్. బాలచందర్‌గారు రామప్ప ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు.

సౌమ్యుడిగా పేరున్న శ్రీ ఇండ్ల రామదాసు గారు ప్రస్తుతం రెడ్డి కాలనీలో నివసిస్తున్నారు.

**చిరునామ :**

**శ్రీ ఇండ్ల రామదాసు గారు**

ఇ.నెం. 3-9-662,
న్యూ రెడ్డి కాలని,
హన్మకొండ-వరంగల్.
ఫోన్ : 0870-2452567

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి
పొక్కుల వీరస్వామి





**కీ॥శే॥ బాషబోయిన కొమురయ్య గారు**
**శ్రీ బాషబోయిన నర్సయ్య-మల్లమ్మ**
**పుణ్య దంపతులకు కడిపికొండ లో జన్మించారు.**

వీరి స్మారకార్థం వీరి కుమారుడు బాషబోయిన సత్య నారాయణ మరియు కుటుంబ సభ్యులు ఉపకార వేతనాన్ని ఇస్తున్నారు.

కీ॥శే॥ బాషబోయిన కొమురయ్య గారి సహధర్మచారిణి శ్రీమతి బాషబోయిన లక్ష్మి. ఈ దంపతులకు ముగ్గురు కుమారులు. శ్రీ బి. సదానందం-రాణి గారు, శ్రీ బి. సత్యనారాయణ-విజయ గారు, శ్రీ బి. రమేష్-శ్రీదేవి గారు. ముగ్గురు కుమార్తెలు శ్రీమతి ఏరువ సుజాత- రాజనర్సయ్య గారు, శ్రీమతి జీజుల రాజేశ్వరి-సారంగపాణి గారు, శ్రీమతి పొక్కుల విజయ-వెంకటేశ్వర్లు గారు. శ్రీమతి బాషబోయిన కొమురయ్య గారు, ఆజంజాహి మిల్స్‌లో పని చేశారు. వీరికి ఒక అన్న, ముగ్గురు అక్కలు.

**స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి**
బైరి బాగ్యశ్రీ



**చిరునామ :**

**శ్రీ బాషబోయిన సత్యనారాయణ గారు**
రైల్వే గార్డ్
ఇ.నెం. 2-10-667, టీచర్స్ కాలనీ - 1
హన్మకొండ - వరంగల్.
సెల్ : 9396547537



## శ్రీ బైరి సారంగం గారు

ఏప్రిల్ 6, 1955 లో
శ్రీ బైరి కనకయ్య-లక్ష్మి
పుణ్య దంపతులకు డోర్నకల్ లో
జన్మించారు.

విద్యాభ్యాసం పూర్తయ్యాక రైల్వే శాఖలో చేరి ప్రస్తుతం డ్రైవర్‌గా పని చేస్తున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి బైరి వరలక్ష్మి గారు. ఈ దంపతులకు ఒక కుమారుడు. ఇద్దరు కుమార్తెలు. కుమారుడు శ్రీ బైరి అరుణ్, బి.టెక్. చేస్తున్నాడు. కుమార్తెలు మాధవి గారు, బి. ఫార్మసీ చేసారు. కళ్యాణి గారు బి.ఎ. చేసారు.

బైరి సారంగం గారికి ఇద్దరు తమ్ముల్లు శ్రీ బైరి సారంగ పాణి గారు, శ్రీ బైరి సారంగ బాబు గారు. శ్రీ బైరి సారంగం గారు జ్ఞానమండలి, ధ్యాన, యోగ సంస్థలకు సహకరిస్తుంటారు. ప్రస్తుతం వీరు టీచర్స్ కాలనీలో నివసిస్తున్నారు.

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి
వి. శ్రావ్య



**చిరునామ :**

**శ్రీ బైరి సారంగం గారు**
టీచర్స్ కాలనీ, వడ్డేపల్లి,
హన్మకొండ.
సెల్: 92462 33120



## శ్రీ మద్దెర్ల రాంమూర్తి గారు

జూలై 15, 1949 లో

శ్రీ మద్దెర్ల ఎల్లయ్య - లక్ష్మి

పుణ్య దంపతులకు ఖిలా వరంగల్ లో

జన్మించారు.

ఎం.ఎ. పూర్తి చేసుకున్నాక వీరు జైళ్ళ శాఖలో ఉద్యోగంలో చేరి ప్రస్తుతం జైలర్‌గా పని చేసున్నారు. వీరి సహధర్మచారిణి శ్రీమతి మద్దెర్ల సత్యవతి గారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. శ్రీ మద్దెర్ల గిరి ప్రసాద్ గారు, ఎం.కాం, ఎం.ఎఫ్.ఎ. చేశారు. శ్రీ మద్దెర్ల లక్ష్మి ప్రసాద్ గారు, బి.ఎస్.సి. చేస్తున్నారు.

శ్రీ మద్దెర్ల రాంమూర్తి గారికి నలుగురు సోదరులు, ఐదుగురు సోదరీమణులున్నారు. సౌమ్యులుగా పేరున్న శ్రీ మద్దెర్ల రాంమూర్తి గారు ప్రస్తుతం శివనగర్‌లో నివసిస్తున్నారు.

స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థి

బైరి స్వర్ణలత



**చిరునామ :**

**శ్రీ మద్దెర్ల రాంమూర్తి గారు.**

ఇ.నెం. 16-10-648,

శివనగర్ - వరంగల్.

సెల్ : 98664 49494

## డా॥ పాక వెంకటేశ్వర్లు గారు

**మార్చి 6, 1954 లో**

## శ్రీ కొమురయ్య-కమలమ్మ

**పుణ్య దంపతులకు మట్టెవాడ వరంగల్ లో జన్మించారు.**

వీరి ప్రాథమిక విద్యాభ్యాసము వరంగల్, సంగెం లలో, ఓ.యు. లో ఎమ్.ఎస్.సి. చేశారు. డాక్టరేట్‌ను కాకతీయ యూనివర్సిటీ నుండి పొందారు. ప్రస్తుతం వడ్డెపల్లి లోని ప్రభుత్వ పింగిళి మహిళ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్ర విభాగంలో రీడర్‌గా (ఉపన్యాసకులు) పనిచేయుచున్నారు.

డా॥ పాక వెంకటేశ్వర్లు గారి సహధర్మచారిణి శ్రీమతి పాక భాగ్యలక్ష్మి గారు. వీరికి ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. చి॥ పాక పావన్, ఎమ్.ఐ.టి. ఇన్ ఆస్ట్రేలియాలో చదువుచున్నాడు. రెండవ కుమారుడు చి॥ పాక హితన్, బి.టెక్ చేస్తున్నాడు. కుమార్తె శ్రీమతి బంగారు లవణ, ఎమ్.ఎస్.సి. (బయోటెక్) చేసింది.

శ్రీ పాక వెంకటేశ్వర్లు గారి తండ్రి గారు శ్రీ పాక కొమురయ్య గారు. ఉపాధ్యాయుడుగా పదవీ విరమణ పొంది మట్టెవాడ గంగపుత్ర సంఘంనకు ఎనలేని సేవలందిస్తున్నారు. తల్లి శ్రీమతి పాక కమలమ్మ గారు ఆదర్శ గృహిణి.

పాక వెంకటేశ్వర్లు గారికి ముగ్గురు సోదరులు. ఒక సోదరీమణి. పాక రవి కుమార్, సివిల్ కాంట్రాక్టర్‌గా, పాక విజయ్ కుమార్ టీచర్‌గా, పాక శ్యాంకుమార్ సివిల్ కాంట్రాక్టర్‌గా వున్నారు. సోదరి పాక్కుల ఉమారాణి గృహిణి.

వీరు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్, జిల్లా సంఘంలో అనేక పదవులను చేపట్టినారు. ఆర్థిక కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా, ఉపాధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులుగా తమ వంతు సేవలందించినారు. అంతే కాకుండా గంగా డైరి రూపకల్పన-ముద్రణ బాధ్యతలు స్వీకరించి మొదట డైరీ విడుదలకు ఎంతో తోడ్పాటు అందించారు.

### చిరునామా :


**డా॥ పాక వెంకటేశ్వర్లు గారు**

ఇ.నెం. 2-9-270, మిత్ర కాంప్లెక్స్,
టి.ఎన్.జి.ఓస్ కాలనీ రోడ్,
హన్మకొండ. సెల్: 98494 36891

# గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల సంక్షేమ సంఘం

## 10వ తరగతి & టాలెంట్ టెస్ట్ టాపర్స్



**కంటె భార్గవ సాయి**

తండ్రి. శ్రీ దత్తాద్రి
ఇ.నెం. 6-28/2,
టి.వి. టవర్ కాలనీ,
హన్మకొండ-వరంగల్.



**సందిళ సాయి కుమార్**

తండ్రి. శ్రీ లక్ష్మినారాయణ
ఇ.నెం. 5-152,
కడిపికొండ-వరంగల్.



**గోపు భార్గవి**

తండ్రి. శ్రీ సత్యనారాయణ
ఇ.నెం. 18-1-16/1,
రంగశాయిపేట,
వరంగల్.



**మర్రి శ్రీవిద్య**

తండ్రి. శ్రీ అశోక్
ఇ.నెం. 2-6-1215,
కె.యల్.ఎస్. రెడ్డి కాలనీ,
హన్మకొండ.

# గంగపుత్ర (బెస్త) పేద, ప్రతిభా విద్యార్థుల విద్యావికాస సంక్షేమ సంఘం

## 2006 ఉపకార వేతనాల ఆదాయ-వ్యయ పట్టిక (నివేదిక)

### ఆదాయము

| | |
|---|---|
| 1. దాతల నుండి (2005-06) 24X1200 | రూ॥ 28,800-00 |
| 2. దాతల నుండి (2006-07) 25X1200 | 30,000-00 |
| 3. ప్రకటనల ద్వారా : | |
| ఎ) ఆర్.కె. ఇన్స్టిట్యూట్ | 1,500-00 |
| బి) శ్రీ బి. కల్నల్ నైకుంఠం గారు | 500-00 |
| సి) Dr. BSM & RKM అభినందనలు | 500-00 |
| డి) తరంగిణి ఫెష్ ట్రేడర్స్ | 500-00 |
| 4. విరాళాలు : | |
| ఎ) శ్రీ డి. శంకర్ (మేయర్-కరీంనగర్) | 5,000-00 |
| (ఒక విద్యార్థికి 5 సం॥ గాను ఉపకార వేతనం) | |
| బి) శ్రీ గుడిబోయిన రాంచందర్ (ఎం.పి.పి-కురవి) | 1,000-00 |
| (ఒక విద్యార్థికి 1 సం॥ గాను ఉపకార వేతనం) | |
| సి) శ్రీ పాక రవిప్రసాద్, నిజామాబాద్ | 500-00 |
| డి) శ్రీ సి. సత్యనారాయణ, సిఇఓ, జడ్.పి. వరంగల్ | 1,000-00 |
| 5. భోజనం ఖర్చులు : | 9,000-00 |
| దాత : శ్రీ కదబోయిన కిషన్ గారు | |
| మొత్తము | రూ॥ 78,300-00 |

### వ్యయము

| | |
|---|---|
| 1. లోటు (2005) | 360-00 |
| 2. స్కాలర్‌షిప్స్ వితరణ (49 మంది విద్యార్థులకు) | 49,000-00 |
| 3. ఫోన్ ఖర్చులు | 172-00 |
| 4. దరఖాస్తు ఫారాలు ముద్రణ | 150-00 |
| 5. పోస్టల్ స్టాంపులు, పోస్ట్ కార్డులు | 275-00 |
| 6. ప్రింటింగ్ (ఆహ్వాన పత్రికలు, కరదీపిక) | 3,635-00 |
| 7. మెమెంటోస్, గిఫ్టులు, శాలువాలు | 4,389-00 |
| 8. పూలదండలు, బ్యాడ్జెస్ | 650-00 |
| 9. వాటర్ బాటిల్స్, జ్యోతి ప్రజ్వలన సామగ్రి | 100-00 |
| 10. మైక్, బ్యాటరీ, పెన్సెల్స్ ఛార్జీలు | 380-00 |
| 11. ఛార్జీలు, బ్యానర్స్, ఫోటోలు | 2,400-00 |
| 12. సమావేశాలకు టాలెంట్ టెస్ట్ రోజు భోజన ప్యాకెట్స్ | 2,262-00 |
| 13. భోజనాలకు, టెంట్ సామాను, కుర్చీలకు | 10,150-00 |
| 14. మిస్‌లీనియస్ ఖర్చులు | 112-00 |
| మొత్తము | 74,035-00 |

ఆదాయము 78,300-00
వ్యయము 74,035-00
మిగులు 4,265-00

సం/-
శ్రీ దోలి రాజలింగం - కన్వీనర్

సం/-
శ్రీ సార్గు ఉపేందర్ - కో-కన్వీనర్

సం/-
శ్రీ చేతి ఉప్పలయ్య - కోశాధికారి

# హనుమాన్ రియల్ ఎస్టేట్

రంగశాయిపేట, వరంగల్. సెల్: 93955 45199, ఫోన్: 0870-3204735

వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ వద్ద, నాయుడు పెట్రోల్ పంపు వద్ద, రంగశాయిపేట బైపాస్ రోడ్‌ను ఆనుకుని త్వరగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ పట్టణంలోని ఇతర కాలనీలలో ప్లాట్లు మరియు ఇండ్లు అమ్మకానికి, కొనడానికి.....

విద్యా సంస్థలకు ఆనవాలమైన బైపాస్ రోడ్‌ను ఆనుకొని, ముఖ్యంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న వరంగల్ పట్టణ చుట్టు ప్రక్కల గ్రామాలలో వ్యవసాయ భూములు అమ్మదలచిన వారు, కొనదలచినవారు సంప్రదించగలరు.



## బైరి గురుమూర్తి

ఉపాధ్యక్షులు

జిల్లా గంగపుత్ర యువజన సంఘం-వరంగల్.

19-6-295, ఖమ్మం మెయిన్ రోడ్, రంగశాయిపేట - వరంగల్.



రాయబారపు రాణాప్రతాప్

# లలిత ఫిష్ పాయింట్

# వందన కమ్యూనికేషన్స్

# వందన రెడిమేడ్స్

ఇ.నెం. 10-9-80, చార్‌బౌలి, గిర్మాజీపేట, వరంగల్.



# సాయినాథ్

## చేప పిల్లల ఉత్పత్తి కేంద్రము

**ఉర్సు గుట్ట రోడ్, అమ్మవారిపేట, వరంగల్.**

బ్రాంచి : ఎలుకుర్తి హవేలి, మం॥ గీసుకొండ, జి॥ వరంగల్.

బ్రాంచి : కాట్రపెల్లి హవేలి, మం॥ సంగెం, జి॥ వరంగల్.

బ్రాంచి : కొత్తపెల్లి, మం॥ వర్ధన్నపేట, జి॥ వరంగల్.

**మా వద్ద**

బొచ్చె, రాహు, మెరిగె, గ్రాస్ కార్ప్ మరియు బంగారు తీగె సీడ్ ఒక సం॥ స్టాక్ సైజ్ పిల్ల, 4 నుండి 5 సైజ్ గల చేప పిల్లలు మరియు స్పాన్ లభించును.







## శ్రీ బైరి ముత్తిలింగం

మేనేజింగ్ డైరెక్టర్ & అధ్యక్షులు

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం - ఉర్సు

కాలుతో నడిచి, చేపల పెంపకంతో కాసుల పంట పండించి, కారులో ప్రయాణం చేస్తూ, కష్టపడితే వ్యవసాయం కంటే లాభదాయకమైనది చేపల పెంపకం అని నిరూపించారు.

ఇ.నెం. 17-11-33/5, కుమ్మరివాడ, ఉర్సు, వరంగల్.

ఫోన్: 2426546, సెల్: 9848073377, 9948226377